# "విరోధం"

## —మోపేపల్లి దక్షిణామూర్తి

వూరంతా నిద్రలోవుండగా మా పక్కింటికి మెళుకువ వచ్చింది. మాపక్కిల్లే మా యింటినీ నిద్రలేపింది.

మాకు మెళుకువ రావడానికి కారణం మా పక్కింట్లోంచి వినవస్తూన్న యేడుపు. పెడబొబ్బలూ, కేకలు, ఏడుపు పెడబొబ్బలు బంగారమ్మవి, కేకలుమటుకుపోతరాజువి. వాళ్ళిద్దరూ పెద్దవాళ్ళ నిర్ణయాలపై అగ్నిసాక్షిగా కళ్యాణంజరిపించుకున్న భార్యాభర్తలు.

వాళ్ళిద్దరి మధ్యన యుద్ధం జరుగుతోంది తృళ్ళిపడి లేచిన నేనూ— మా శ్రీమతి పక్కింట్లో ప్రళయానికి ఆందోళనచెందాం. అంటే మా పక్కింటి బాగోతం మాకొత్తని కాదు. రెండేళ్ళుగా అనుభవమే. కాకపోతే అది యెన్నడూ లేనంత తీవ్రరూపం దాల్చిందన్నమాట.

ఏడుస్తోనే బిగ్గరగా అరుస్తూ తిడుతోంది బంగారమ్మ. అంతకుమించి భీకరంగా కేకలువేస్తూ బండబూతులు తిడుతున్నాడు పోతరాజు. అతని నాలుక ఆధీనంలోలేక అస్పష్టంగా వున్నయ్ మాటలు.

సంఘర్షణస్థాయి మరింతతీవ్రరూపం దాల్చి, మాఆందోళనకూడా పెంచింది ఆ దంపతుల కుటుంబకలహాల్లో జోక్యం కల్గించుకోవడం సబబా కాదా అనే ఆలోచన్లో పడిపోయింది మా మనసు. అలా అనివాళ్ళకూ మాకూ పరిచయం లేదనుకోకండి. రెండేళ్ళుగా యే కలహాలులేకుండా ఒకరికొకరు సహకరించుకుంటూ స్నేహంగానే వుంటున్నాం.

అస్తమానం బంగారమ్మ మా యింటికి వస్తూపోతూనే వుంటుంది ఎప్పుడన్నా మా శ్రీమతి కూడా వెల్తూనే వుండొచ్చు.

మా శ్రీమతి ఆవిడతో యేంమాట్లాడుతుందో నాకు తెలీదుగాని, బంగారమ్మ మాత్రం యెప్పుడూ తన సంసారాన్నిగూర్చి, తన భర్తవల్ల తను పడుతున్న బాధల్ని గూర్చి మాటాడుతూ వుంటుందని మా శ్రీమతిద్వారా నాకు విదితమే,

బంగారమ్మ- పోతరాజుల సంసార గాథ విన్నప్పుడల్లా జాలిపడుతుంది నా మనసు.

పోతరాజు లారీ డ్రైవరు. బంగారమ్మ పాతకాలపు ఆడది సగటు లారీ డ్రైవర్ కుండాల్సిన చెడులక్షణాలన్నీ పోతరాజుకున్నయ్ సగటు పాతకాల మనిషి కుండవలసిన తెలివి తక్కువ తనమంతా బంగారమ్మకుంది పోతరాజు బేటా అందినప్పుడేమో తాగొస్తాడు; జీతం అందినప్పుడైతే జూదం ఆడేసి తాగొస్తాడు. ఇంటికిరావడమే ఆలశ్యంగా సాధింపులు మొదలెడుతుంది బంగారమ్మ, సాధింపులు మొదలవగానే దరువులు, దరువులు మొదలవగానే యేడుపు యేడుపు మొదలెట్టగానే దరువులు— కేకలు, అవి మొదలుకాంగానే యేడుపు పెడబొబ్బలు- ఇదండీ వాళ్ళ సంసార (గోల) గాథ.

అల్లకల్లోలంగా సాగే యీ సంసార గాథను ప్రశాంత వాతావరణం లోకి మార్చాలనే ఐడియా నాకులేకపోలేదు కాని ఆ యిద్దర్లో యెవర్నించి సంస్కారం మొదలుపెట్టాలనేదే తేలనిసమస్య.

అలసి విసిగి యింటికి వస్తాడు పోతరాజు సాధింపులతో మరింత విసిగిస్తుంది బంగారమ్మ. పెళ్ళైనకొత్తలోపూలూ అత్తరూ తెచ్చియివ్వలేదనో, సినిమాలకూ షికార్లకూ తీసుకు వెళ్ళలేదనో సాదించేది. నగలు- చీరెలు కావాలనో బంధువుల యిళ్ళకు పంపడం లేదనో యిలా ప్రతిదానికిసాధించేది పెళ్ళైన అయిదేళ్ళనించి యెందుకో ఒకందుకు సాధించడం బంగారమ్మకి బాగా అలవాటైపోయింది. ఇప్పుడేమో తాగుతాడనీ జూదం ఆడతాడనీ సాధిస్తూంది ఈ సాధింపు యిలానేసాగితే కొంతకాలానికి నాకు భర్తని దూరంచేశావా దేవుడో అని భగవంతుణ్ణి సాధించాల్సిన పరిస్థితి యేర్పడుతుందేమోనని నా అనుమానం. ఇప్పటికే ప్రక్కవీధిలోని పెంటమ్మతో పోతురాజుకి చెడుసంబంధంవున్నట్టుగా బంగారమ్మ ద్వారా తెలియవస్తోంది! సాధించడమే తప్ప భర్తని ఆకర్షించడం, తనదారికి మళ్ళించుకోవడం బొత్తిగా చేతగాని బంగారమ్మని యేంచెప్పి మార్చాలి?

ఇక పోతురాజుసంగతి—

ఆడదానిగా జన్మించినా ఆమెకూడా మనసున్న మనిషనీ, తనలాగే ఆమెకీ కోరికలు గంట్రావుంటాయనీ గుర్తించలేని మనిషి పోతరాజు.

[తరువాయి 16వ పుటలో]

# విరోధం

[9వ పుట నుండి]

షోగ్గా ముస్తాబైతే బోగంముండా! అంటాడు. పొరుగింటికెళ్ళి కొంచెం ఆలస్యంగా వస్తే ఎవడిదగ్గఱున్నావే అంటాడు. తాగుడు ఎందుకయ్యా అంటే తంతానని తిట్టి తంతాడు. జూదం మానేసెయ్యవయ్యా అంటే నీ అబ్బసొమ్ము యేమన్నా తగలెడుతున్నానా యెదవలం...అని బూతులు తూస్తాడు. ఎప్పుడైనా ఆమె తిరుగుబాటుచేస్తే నా కాళ్ళ కాడ బతికేదానివి. యింతపొగరా నీ కంటాడు,

ఆమెకి విలువ యివ్వడెంత మాత్రం. ఆమెకి వ్యక్తిత్వం ఇవ్వడేమాత్రం. ఆమెని మనిషిగానే గుర్తించడాయె! తాను— నడిపే లారీలాగ, తాగే సారాలాగ, ఆడే పేకలాగా ఆడదికూడ కేవలం మగాడి జీవిత అవసారాల నిమిత్తం అనే సనాతన భావం, అహంకారం మిళితమై జీర్ణించుకపోయిన పోతరాజుని మార్చడం యెలా?

ఒకర్నొకరు గౌరవించుకుంటు అనురాగం పంచుకుంటూ ప్రశాంతంగా జీవించలేని యీ రకం దంపతుల్ని చూస్తుంటే నాకు చాలా బాధ, జాలికల్గుతాయి, ఐతే వీళ్ళమధ్య మమకారబంధనాలుండవనుకోడం మాత్రం పొరపాటే ఒకరికోసం ఒకరు ప్రాణాలు త్యాగం చేసుకుంటారని నిస్సందేహంగా చెప్పొచ్చు. కాలానుగుణ్యంగా రావాల్సిన మార్పు, ఒకర్నొకరు అర్థంచేసుకొని ప్రవర్తించగలనేర్పు వీరిలో లోపించడమే వీళ్ళ సంసారాలలోని అల్లకల్లోలాలకు మూలకారణం.

ప్రక్కింట్లోని ప్రళయం పతాకస్థాయినందుకుంది డుబుక్ డుబుక్ మని శబ్దం వినవస్తోంది, చచ్చానమ్మోయ్, చంపేస్తున్నాడునాయనోయ్—లాంటి బంగారమ్మ కేకలు మా కర్ణభేరుల్లో రీసౌండ్ యిస్తున్నయ్, ఆమె ఆక్రందనవింటూ పట్టుట్టు కూర్చోడం కష్టమే అయింది నాకు అప్పటికే మా శ్రీమతి వీధిలోకి వెళ్ళిపోయింది. నేనూ మంచం దిగేను.

పోతరాజు యింటిముందు— స్ట్రీట్ ట్యూబ్లైట్ తెల్లటి కాంతిలో రోడ్డుమీద పడివుంది బంగారమ్మ

జుట్టు రేగివుంది. జాకెట్ చినిగిపోయింది ఒక చేతిగాజులు పూర్తిగా పగిలిపోయాయి చేతులమీద, ముఖంమీద గాట్లుపడి రక్తం స్రవించుతోంది. కళ్ళంబడి కన్నీళ్ళు రాలుతున్నాయ్ ఆమె జుట్టు పట్టుకొని ఇంట్లోకి యీడ్చుకుపోడామని ప్రయత్నించుతున్నాడు పోతరాజు. విదిలించుకుంటోంది బంగారమ్మ రెచ్చిపోయి పోతరాజు బూతులు తిడుతూ కాల్తో తన్నుతున్నాడు బంగారమ్మని చూస్తోంటే నాహృదయం ద్రవించిపోయింది.

ఎన్నో దఫాలు మా శ్రీమతితో అనేదట బంగారమ్మ "అయిన వాళ్ళంతా దూరంలో వున్నారు. ఆయన పెడుతున్న బాధలు భరించలేకండావున్నాను. అదేమని అడిగే వాళ్ళే లేకపోయారు"అని.

అక్కడకి అప్పటికే చాలమంది ఆడా-మగా చేరారు పోతరాజుని కొందరాడవాళ్ళు మందలించినా ఫలితం కనబడలేదు. దగ్గఱకెళ్ళి లారీ డ్రైవర్ పోతరాజు నుంచి బంగారమ్మని విడిపించడానికి ఎవరకీ ధైర్యం చాలడంలేదు

"చచ్చేను బాబోయ్! రక్షించండి బాబోయ్! అంటూ విలపించుతోంది బంగారమ్మ దాంతో పోతరాజు మరింత రెచ్చిపోతున్నాడు.

వాళ్ళ తగువుకి కారణం యేమిటో నాకు తెలీదు. ఐనా అలా ఆమెని హింసిస్తూవుంటే చూస్తూ సహించలేకపోయాను. అడ్డంవెళ్లాను పోతరాజు జబ్బలు రెండు పట్టుకొని దూరంగా నెట్టివేశాడు అతను బాగా నిషాలోవున్నాడు, అంతకు మించి ఆగ్రహావేశాలతో వున్నాడు.

"మా గొడవలో జోక్యం చేసుకోవద్దు మర్యాదగా వుండదు" అన్నాదు పోతరాజు దృఢంగా, నిర్మొహమాటంగా. మర్యాదకోసం తగ్గుదామనుకున్నాను గాని, మర్యాద కాపాడుకోవడం కన్నా బంగారమ్మ ప్రాణాలు కాపాడ్డమ సబబుగా తోచింది అందుకే ఆ భార్యాభర్తల తగువులో జోక్యం చేసుకోక తప్పలేదు. ఫలితంగా భార్య మీది కోపమంతా నామీదకి మళ్ళించి నాచెంప చెళ్ళుమనిపించేడు పోతరాజు.

అందరూ చూడ్డంచేత నాఅహం దెబ్బతిన్నది. వెంటనే రెండు చెంపలూ వాయించాను. "బంగారమ్మ

(తరువాయి 21వ పుటలో)



# స్మితమయం వినోదం

★ ద్రాక్షతోటల పెంపకం గురించి సవివరంగా చెప్పిన టీచర్, 'ఏమిరా స్వరూప్ ఇప్పుడుచెప్పు. ద్రాక్షపళ్ళు ఏ సమయంలో కోస్తే మంచిది?

"కాపలా వాడు నిద్ర పోతున్నప్పుడు సార్!

★ పెళ్ళికాని పిల్లలు, పెళ్ళికాబోయే ముందు తప్పక నేర్చుకోవాల్సిన అంశాలతో, వివరంగా సులభంగా అర్థం చేసుకునేందుకు వీలుగా రంగుల బొమ్మలతో సహా తయారయిన పుస్తకంకోసం నేడే రాయండి. మీ సంసారజీవితం స్వర్గధామంగా రసభరితంగా గడవాలంటే ఈ పుస్తకం మీదగ్గరవుండి తీరాలి' అని ఓ పేపర్లో ప్రకటన పడింది ఆ పుస్తకంకోసం వ్రాసిన లక్షలాది కన్యలకు వంటలూ–పిండివంటలూ పుస్తకం వచ్చింది ★

# ఏరిన ముత్యం

## సేకరణఖండం

కీలుగుర్రముమీద
కాలిసు నానుకుని
ప్రాణాలులేనట్టి
భగవంతుడొచ్చాడు
ఊరంత ఊరేగుతూ
ఉత్సవము సాగించుతూ
కూలిమాటడగండిరా
అన్నాలు చాలవనిచెప్పండిరా
కంచుగుండెకు కూడ
కనికరము కలదన్న
మాయసిద్ధాంతాల
మాటేటో సూడాలి
జాలిగిలబడి మ్రొక్కరా
వినకుంటె
చెవిటి మొద్దని వీడరా
కంచుగుండెలు కరుగ
కూలిమాటడగండిరా
అన్నాలు చాలవని చెప్పండిరా ★

[కీలుగుర్రం అనే శీర్షికను ఈ రచనను తెన్నేటి సూరి చాలా కాలం క్రితం వ్రాసారు కష్టించేవాడికి దక్కుతున్న ఫలితాన్ని ప్రశ్నిస్తూ భావోద్వేగంగా వెలువడిన ఈ రచన పాఠక హృదయాలను అప్పటికి ఇప్పటికి కదిలిస్తూండే దనడంలో సందేహం వుండదు దీనిని ఏరిన ముత్యంగా మీకు ఈ వారం అందిస్తున్నాం... సం.]

★ ★ ★

# మహనీయం

## (వికాసం)

"అందరూ అనుకుంటారు. జ్ఞానిని సేవించుకని వారిచుట్టూ ఉన్న భక్తులకి ఏదో ప్రత్యేకతమైన అనుగ్రహం లభిస్తుందని అట్లాంటి ప్రత్యేకతయిస్తే అగురువు జ్ఞాని ఎట్లాఅవుతాడు? లోకంలో ఎక్కడ ఎంతదూరాన వుంటేనేం ఎవడు గురువుకి తాను సంపూర్ణంగా అర్పించుకుంటాడో ఎవడు సమస్తమూ గురువేనని–తానేమీకాదనీ అహంకారాన్ని వర్జిస్తాడో' అట్లాంటి అతనిని ఉద్ధరించడం ఈశ్వరునివిధి. అట్లా అర్పించుకున్నవాడు ఏ ప్రార్థనా చెయ్యనక్కరలేదు. ఈశ్వరుడే పరుగెత్తుకొనివెళ్ళి. సదా అతనివెంట ఉంటాడు. పద్మం ప్రక్కను కప్పనివసిస్తూవుంటుంది ఏ దూరాన్నుంచో తుమ్మెద వచ్చి మకరందం తాగిపోతుంది."

"మనస్సునే ఇరుకులో నుంచి చూస్తేనే లోకం కనబడేది. ఆ మనసునే చించేశావా అంతా కాంతిమాత్రమే. ఉత్త కాంతి."

–రమణమహర్షి

"లోకములో నెవనికైనను హితోపదేశము చేసినచో నతడు తప్ప పట్టును. అందుచే యుక్తసమయమును కనిపెట్టియే మాట్లాడవలెను చెప్పిన సలహానెవరైన మన్నించనిచో వారితో పట్టుబట్టకూడదు. వారి నెట్లయిననూ ఒప్పించవలయునని యత్నించను కూడదు!"

భగవంతుడు జీవునికి దగ్గర నే యున్నాడు. కాని మూర్ఖజీవులు వారిని బాహ్యమున వెదుకుచుందురు. ఎల్లగగా కాశీ ప్రయాగలలో నుండువారు భగవంతునికొరకై అయోధ్య, బృందావనముల నివాసులు ప్రయాగకును పోయి తిరుగుచు భ్రమించుచున్నారు. నిజమునకుసద్గురువునన్వేషించుకొనవలెను. భ్రమలపాలు కారాదు."

–స్వామీజీ మహరాజ్